అన్యోన్యాలూ
అవాంతరాలూ
పర్వతనేని
గంగాధరరావు

"ఏమండీ.... మీరెవరో తెలుగు వారులా ఉన్నారు.... రెండు రోజులనుండి చూస్తున్నాను...."

"అవును బాబు.... మీరో?"

"నేనూ.... తెలుగు వాడ్నే నండీ.... కృష్ణా జిల్లా.... నా పేరు మూర్తి.... ఏమైనా పని మీద వచ్చారా!...."

"అవును నాయనా.... పని మీదే వచ్చాం.... మేం చిత్తూరు వాళ్ళం.... నా పేరు శివకామయ్య. ఆ అమ్మాయి.... మా అమ్మాయి-నళిని.... ఒక్కగా నొక్క కూతురు...."

"మీరు.. ఏదో బాధ పడుతున్నట్టున్నారు... నేనేదైనా సహాయం చేయగల ననుకుంటే చెప్పండి నా శక్తి కొలది ప్రయత్నిస్తాను.. ."

"ఎవరు చేసేదేముంది బాబు ...అంతా నా కర్మ ..దాని దురదృష్టం .."

"ఏమండీ.... అన్నీ తెలిసిన మీరే ఇలా నిరుత్సాహంగా మాట్లాడితే . పాపం.... మీ అమ్మాయి .. "

"గది నెంబరు పదిలో ఉన్న రావు...."

"అమెరికా నుండి వచ్చిన తనే గదండీ!...."

"అవును.... మీకు తెలుసా బాబు...."

"లేదండీ.... నేను పేరు చూశాను.... అంతే...."

"అతడు నా మేనల్లుడు.... అతడు.... అయిదు, ఆరు, సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడే.... నా చెల్లెలు.... అంటే అతగాడి అమ్మ.... చనిపోయింది.... అప్పుల వాళ్ళ బాధ... సంసారపు గొడవలూ . భరించలేక, అతగాడి బాబు దేశాల వెంట పోయాడు ...అప్పటికీ .. యిప్పటికీ .. జాడ లేదు. బ్రతికున్నాడో— చచ్చాడో కూడ తెలియదు . ఎవరైనా ఎక్కడైనా చూసినట్టుగా పుకార్లు కూడ లేవు..."

"ఎందుకు నాన్నా యిప్పుడు ఆ గొడవంతా ..."

"చెప్పనీయండి . హృదయంలోని బరువు తగ్గుతుంది పాపం ..ఆయన ఎంతగా బాధ పడుతున్నారో . "

"నిజం చెప్పావు బాబు. ..అవురుమని ఏడిస్తే హృదయం తేలిక పడుతుందంటారు.... ఇరవై సంవత్సరాలు అవుతుంది యిప్పటికి. దిక్కులేని వీడ్ని చేరదీసి పెంచి పెద్దవాడ్ని చేశాం. చదువు చెప్పించాం. ఏ లోకంలో ఉందోగాని.... మా ఆవిడకి వీడంటే ఎంతో ప్రేమ కన్నబిడ్డ కన్నా ఎక్కువగా చూసుకుంది.

"మన అబ్బాయి అయితే చదివించే వాళ్ళం గాదూ?...." అంటూ చదివించాలని పట్టు పట్టింది. అప్పులుకూడ చేయించింది వాడి చదువు కోసం. వాడు అమెరికా వెళ్ళే టప్పుడు అయిన ఖర్చుకు, ఒక ఎకరం పొలం అమ్మి కట్టవలసి వచ్చింది. ఆ తరువాత వాడూ ఏదో కొద్దిగా పంపాడను కోండి....వాడ్ని చూడాలనీ, వీళ్ళిద్దరకూ పెళ్ళి చేసి అచ్చటా ముచ్చటా తీర్చుకోవా లనీ ఎంతో ఆశ పడింది. వాడి కోసం కలవరిస్తూనే, మమ్మలను విడిచి వెళ్ళి

పోయింది....దానికి జబ్బుగా ఉందనీ, డాక్టర్లు నమ్మకం లేదంటున్నారనీ, మనో వ్యాధి అని చెబుతున్నారనీ, ఒక్కసారి వచ్చి చూసి వెళ్ళమనీ, వచ్చి వెళ్ళటానికి డబ్బు నేనే యిస్తాననీ ఎన్నో ఉత్తరాలు రాయించాను. కనీసం జవాబుకూడ రాయ లేదు. ఎంతగా మారిపోయాడో!....''

''అమెరికా వెళ్ళే ముందే పెళ్ళి చేసు కుని వెళ్ళమన్నాం. తిరిగి వచ్చిన తరువాత చేసుకుంటాను చదివించమన్నాడు. పెళ్ళి అయిన తరువాత వాడు అక్కడా యిది యిక్కడా ఉంటే ఏమి బాగుంటుంది?....

అప్పుడు వెంటనే వాడి వెంట వెళ్ళటానికి వీలుపడదన్నారు. వాడు చెప్పింది సబబు గానే ఉందనుకున్నాం. వాడు చెప్పినట్టు గానే చదివించాం. వాళ్ళిద్దరూ ఉత్తరాలు రాసుకుంటూనే ఉండేవారు. అక్కడ చదువు పూర్తి అయిన తర్వాత అక్కడే ఉద్యోగంలో చేరి, వచ్చి పెళ్ళి చేసుకొని తననికూడ అక్కడికే తీసుకుని వెళతానని రాస్తూ ఉండేవాడట. చదువుకుంటే అది అక్కడకు వెళ్ళిన తరువాత యింకా చదుపుకోవచ్చుననీ, ఉద్యోగంకూడ చేయ

వచ్చుననీ, బాగా చదువమనీ....అక్కడి వింతలూ, విశేషాలతో ఎంతో ముచ్చటగా రాస్తూ ఉండేవాడు. అవి చూసుకొని అది ఎంతగానో మురిసిపోతూ ఉండేది. ఎన్నో ఆశలు పెట్టుకుంది, ఎన్నో సంబంధాలు వచ్చాయి. మేనరికం ఉంది కాదన్నాం. వీళ్ళిద్దరకూ వివాహం ఖాయమైందనీ, ఆ తరువాత, అమ్మాయికూడ అమెరికా వెళ్ళటం సంగతి అందరకూ తెలిసి పోయింది. కాని....కాని ...ప్చ్....ఏమి చెప్పమంటావ్ బాబు, భగవంతుడు మా రాత మరొక రకంగా రాసాడు....దాదాపు

మనిషి ఆశించినట్లు అన్నీ సవ్యంగా జరిగితే

జీవితానికి అర్థమేవుండదేమో?!

సంవత్సరం అయ్యింది ఉత్తరం వచ్చి. ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబే లేదు.... నలుగురూ నాలుగు రకాలుగా చెప్పుకుంటున్నారు ...అక్కడి విషయాలను కొన్నింటిని వింతగా, విడ్డూరంగా మా ఆవిడికి కూడ చెప్పారు. దానితో అది మంచం పట్టింది. "అప్పుడే పెళ్ళి చేసి ఏదొక రకంగా, యిద్దర్నీ పంపించి ఉంటే, బాగుండేది ..." అంటూనే మనోవ్యాధితో ఆరు నెలలనాడు దాటిపోయింది."

"అక్కడ ఎవరినో పెళ్ళి చేసుకొని ఉంటాడని...." ఎన్ని చెప్పినా, యీ పిల్ల నమ్మకుండా ఉంది. పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్ల....మంచికీ - చెడుకూ యింట్లో ఆడదిక్కు లేదు. ఈ బాధలో యీ పిల్ల ఏమవుతుందోననే భయం....ఏమి చెప్పను బాబు....బ్రతకలేక - చావలేక బ్రతుకుతున్నా....పెళ్ళి చేసుకోమని ఎంతగానో చెబుతున్నా....ససేమిరా వద్దంటుంది. అదేమంటే, . పెళ్ళే చేసుకోనంటుంది.... ఏదొక ఉద్యోగంలో చేరి, బ్రతుకుతానంటుంది. ముందు సంగతికూడ ఆలోచించుకోవాలి బాబు ...నీవే చెప్పు—ఆడది ఒంటరిగా బ్రతకటమా? ఏ వయస్సుకు తగ్గట్టు ఆ కోరికలు ఉంటవి గదా!.... ఒక్కగా నొక్క కూతురు! లేక-లేక పుట్టింది. ఎంతో ప్రేమతో పెంచాం.... ఎన్నో కోరికలూ-ముచ్చటలూ తీర్చుకోవాలనుకున్నాం....దాని దోవ అది చూసుకుంది .... అదృష్టవంతురాలు .... చూస్తూ....చూస్తూ....నేను నా బిడ్డను ఎలా దాని యిష్టానికి వదలివేయగలను. నీవే చెప్పు బాబు .... నలుగురూ, నా

● ఒక తాగుబోతు రెండు బొటన వ్రేళ్ళనూ ఒక్కో కన్ను మూస్తూ తీవ్రంగా చూస్తున్నాడు.

"ఏమిటి ఆ వ్రేళ్ళ మధ్య?" అన్నాడు మరో తాగుబోతు.

"కనుక్కో...."

"సీతాకోక చిలుకా?"

"ఉహూఁ."

"గుర్రమా?"

"ఉహూఁ."

"ఏనుగా"'

"ఏ రంగుదంటావు?" అని అడిగాడు మొదటి తాగుబోతు.



"షూ పట్టకపోతే, తోర పెద్ద సైజు ట్రై చెయ్యి...!"

నోటిలో ఉయ్యరూ....ఊళ్లో తల ఎత్తు కొని తిరుగగలనా?...."

"ఇంతలో వారంరోజుల నాడు ఇత గాడు వస్తున్నాడనీ....పది రోజులు యీ హోటల్లో పదవ నెంబరు గదిలో ఉంటా డనీ .కలుసుకో దలచినవాళ్ళు కలుసుకో వచ్చుననీ పేపరులో పడింది .... మరల ఆశ కిలిగింది....కనిపించి, ముఖాముఖీగా మాట్లాడితే ఎదొకటి తేలిపోతుందనీ నేను అనుకున్నాను....తనను చూడగనే తప్పక మరల తన మార్గంలోకి వస్తాడనీ దాని ఆశ. వచ్చాం.... కొండంత ఆశతో వచ్చాం బాబు....కలుసుకొన్నాం, ఏదో యింగ్లీషులో మాట్లాడతాడు. నేను ఏదైనా తెలుగులో అడిగితే నాకు సమా ధానమే చెప్పడు. అదికూడ యింగ్లీషు లోనే మాట్లాడింది. ఏమీ ఎరగనట్టుగా తెలియనట్టుగా అదొక రకంగా సమా ధానాలు యిచ్చాడట. ఈ రోజు కూడా ప్రయత్నించాం. నేను వెళ్ళకుండా దాన్ని మాత్రమే పంపించాను. కాళ్ళా, వేళ్ళా పడి ప్రాధేయపడిందట. కాని ఏమేమో మాట్లాడాడట. తెలియనట్టుగా ... కొత్త వాళ్ళతో....మాట్లాడినట్టిగానే మాట్లాడా డట. ఇన్ని సంవత్సరాల స్నేహాన్నికూడ ఎలా మర్చిపోగలిగాడో! .... నేను అటు

వెళ్ళి చుట్ట కాల్చుకొస్తాను. మా అమ్మా యికి చెప్పిచూడు నాయన....నా మాటలు ఏమీ దానితల కెక్కటం లేదు. నీ మాట అయినా వింటుందేమో!...."

* * *

"ఏమమ్మా....చదువుకున్న దానివి.... మీరే అలా దిగులుపడితే ఎలా?....మీ నాన్నగార్ని చూడండి. ఎలా కుమిలిపో తున్నారో ...పాపం, యీ వయస్సులో ఆయనకు ఎంతకష్టం!....ఆ మూగబాధ ....ఆయనకూ, భగవంతునికే తెలియాలి ...మీరు కొంచం ధైర్యంగా ఉంటే ఆయన మనస్సు కొంచం ప్రశాంతంగా ఉంటుంది....రావ్ ఏమన్నాడు? ....మీ అన్నలాంటివాణ్ని ..నే నేదైనా చేయ గలనేమో!...."

"ఎవరు చేయగలిగింది మట్టుకు ఏ ముంది?....అంతా నా దురదృష్టం....ఎవరి నని ఏమి లాభం? ఆయని నన్ను ఏమీ ఎరుగనట్టగానే మాట్లాడుతున్నారు. మేము యిద్దరం చిన్నప్పుడు ఎలా ఆడుకుంటూ ఉండేవాళ్ళమో... తరువాత ... తరువాత భవిష్యత్తుని గురించి ఎలా కలలుగంటూ ఉండేవాళ్ళమో....ఎలాంటి ఆశాసౌధాలు నిర్మించుకున్నామో ...అన్నీ సిగ్గు విడిచి కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ చెప్పాను. కాని ఫలితం శూన్యం. ఒక కథను విన్న ట్టుగా విన్నారు. అదే అన్నారుకూడాను. "Wonderfull story...Wonderfull sequences...You must be a ma tēr storyteller" అన్నారు. మరల ఎంతో జాలిగా "పాపం .... నిన్నెవరో మోసపుచ్చారు....నేను మట్టుకు ఆవ్యక్తిని గాదు, మీరు పొరపడ్డారు. నేను ఒకరిని మోసపుచ్చలేను. మీ అంత అందమైన ఆడపిల్లను మరిచిపోగలవాడు....ఒట్టి మూర్ఖుడంటాను, వాడిబుర్ర చెడిపోతే గావి అలా చేయడు....నేనా?....అబ్బే ఎవరినీ యింతవరకు ప్రేమించలేదు. ప్రేమించను కూడాను....అలాంటి పిచ్చి పిచ్చిపనులు నేను చేయలేదు. చేయనని కూడ ఖచ్చితంగా చెప్పగలను.... అనవ సరంగా మీరు బాధపడుతూ, నన్నుకూడ బాధపెట్టకండి .... మిమ్ములను చూస్తే మోసంచేసి....అదొక బిజినెస్‌గా బ్రతికే వారని అనిపించటం లేదు. అందువల్లనే హోటల్ అధికార్లకు కంప్లయింట్ ఇచ్చి మిమ్ములను అల్లరిపెట్టటం నాకు యిష్టం లేదు...,నేను విశ్రాంతికోసమని ఇక్కడకు వచ్చాను. మీరు తక్షణం యిక్కడ నుండి వెళ్ళిపోండి...." అని అన్నారు. నన్ను ఇంకేమి సమాధానం చెప్ప మంటారు? ఆయన రాసిన ఉత్తరాలుకూడ చూపించాను. అన్నింటికీ ఆయన సమా ధానం ఒక్కటే.

"మీరు కావాలనుకుంటే .... నేను మిమ్ములను మోస పుచ్చా ననుకుంటే.... పోలీసులకు కంప్లయింటు చేయండి ... వెళ్ళండి....తక్షణం రూమునుండి బయ

టకు వెళ్లండి,...'' అన్నారు ఎంతో విసుకుగా, కఠినంగాను...."

''ఆయన నిజానికి అలాంటి కఠిన హృదయులు గాదు. చాలా సున్నితమైన మనస్సు....పసివాని కన్నా కనాకష్టం. అలాంటి....ఆయన....తన ప్రాణంకన్నా ఎక్కువగా నన్ను....ఆయన ఈ నాడు అలా అంటున్నారు. దీని అంతటకూ బలవత్తరమయిన కారణం ఏదో ఉండి ఉండాలి. ఆయన ఎవరో అతి హీనంగా కష్టపెట్టిఉండిఉండాలి. దానివల్లగానీ. మరేదైనా కారణంవల్ల గానీ .... షాక్‌వల్ల ఆయన బ్రెయిన్ చెడిపోయి ఉంటుంది. అలాంటిది ఏదో జరిగివుండక పోతే, ఆయన అలా మారిపోయి ఉండరు. ఆయన నాకు తెలిసినట్టుగా మరెవరికీ తెలియదు. దాదాపు యిరవై సంవత్సరాల నుండి పెరిగి పెద్దదయినది మా స్నేహలత. దాన్ని అపురూపంగా పెంచుకున్నాం .. ఒకరిని విడచి ఒకరం ఉండేవాళ్ళం గాదు....చంద్రుడూ. వెన్నెలలా కలసి మెలసి కాలం గడిపాం దాని పర్యవసానం....ఆయన నన్ను ఎరుగనే ఎరుగనంటున్నారు. నే గుర్తుతే ప్రయత్నించిన గతం. మా బంగారు కలలు....అంతా అబద్ధం....అదేమీ తనకు తెలియనేతెలియదంటున్నారు... కారణం ఏమిటంటారు? ఆయన తప్పు ఏమీలేదు....గతాన్ని మర్చిపోవటానికి ఆయన యిలా నాటకమాడుతున్నారంటే నా ప్రాణం ఉండగా నేను నమ్మలేను. ఆయన అలాంటి మనిషి గాదు అవి అన్నీ అన్నది ఆయన గాదు. ఆయన అనేది ఏమిటో ఆయనకే తెలియదు....అమెరికాలో ఏదో జరిగిఉంటుంది.ఆయన నాకు కాకుండా పోయారు. నాకు కావలసింది ఆయన సుఖం. ఆయన ప్రశాంతంగా బ్రతకాలి.ఆయన మామూలు మనిషిగా మారాలి....ఎలా సాధ్యం?.... ఏంచేయాలి?...మా కో మార్గం చూపండి ....డాక్టర్లకు చూపెట్టితే!...,మీరు చెబితే వింటారేమో పరిచయం అంతగా లేకపోయినా, మీ మంచితనాన్ని ఆసరాగా తీసుకొని ...యిలాంటి కోరికను కోరుతున్నందుకు మన్నించండి ..,దిక్కులేవి మాకు.... అంతా అయోమయంగాఉంది. మేం ఏం పాపంచేశామని మా కీ శిక్ష!''

''అమ్మా...మీ బాధను నేను అర్థం చేసుకోగలను....మీ ఇద్దరిమధ్య ప్రేమను గురించి కూడ నాకు తెలుసు. మీరు యీ మధ్య రావ్‌కి రాసిన ఉత్తరాలు కూడ చూశాను...,మీకు యిది అంతా ఆశ్చర్యంగా ఉంది గదూ!,...నేనూ, రావూ ప్రక్క ప్రక్కనేఉన్న యూనివర్శిటీలలో చదువుతున్నాం. మేము యిద్దరం ఒకే సబ్జక్టు వాళ్ళం అవడంవల్ల. ఒకసారి ఆ సబ్జక్టు మీద జరిగిన సమావేశంలో మా

సామర్థ్యమే పేదవాడి ధనం!

—మాత్యూ ఆరెన్

యూనివర్శిటీలో కలుసుకున్నాం..' తెలుగు వాళ్లం....అందులో మా యిద్దరి సబ్జెక్టులూ కూడ ఒకటే అవటంవల్ల, యిద్దరకూ పరిచయంఅయింది. అప్పుడప్పుడు ఉత్తరాలు రాసుకొంటూ ఉండేవాళ్ళం... రావ్ చాలా మంచివాడు. అతని ప్రొఫెసర్‌కు కూడ రావు అంటే చాలా అభిమానం. తెలివిగల విద్యార్థిగా అక్కడ మంచిపేరు సంపాదించుకొన్నాడు.''

''అంత మంచివాళ్ళకుకూడ కష్టాలు వస్తాయి గావును..!.సడన్‌గా ఆయనకు జబ్బుచేసింది....అన్ని పరీక్షలూ చేశారు. అతని Heart trouble వల్లనే ఆ వ్యాధి అనీ హార్టుకూడ చాలా దెబ్బ తిన్నదనీ, డాక్టరు అన్నారు. అతడి హార్టును తీసి దానిస్థానే మరొక హార్టును పెట్టాలనీ.... దానిలో వారు కృతకృత్యు లయితేనే రావు జీవించటానికి అవకాశం వుంటుందనీ,....లేనిచో ఆయన ఎప్పుడైనా దాటిపోవచ్చుననీ కూడ డాక్టర్లు చెప్పారుట.., అప్పుడు రావ్ నన్ను వెంటనే ఒకసారి వచ్చివెళ్ళమని ఉత్తరం రాశాడు. ఎందుకో నని వెళ్ళితే పై విషయాలన్నీ తెలిసినాయి....తనకు గనక ఏదైనా ప్రమాదం జరిగితే మీకు మట్టుకు తెలియపర్చమన్నాడు. అప్పటివరకూ ఏవరికీ తెలియనీయ వద్దని, నా నుండి మాట తీసుకున్నాడు. దానినిబట్టే మీ దావగారి హృదయంలో మీకు ఎలాంటి స్థాన ముందో తెలుసుకో గలిగాను.''

''కారు ప్రమాదంలో చావటానికి సిద్ధంగా ఉన్న ఒక అమెరికన్ యువకుని హృదయాన్ని రావు హృదయస్థానే పెట్టారు. డాక్టర్లు వాళ్ళ ప్రయత్నంలో చాలా కృతకృత్యులయ్యారు. ప్రపంచ ఖ్యాతిని పొందారు. వైద్య చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమయిందన్నారు విజ్ఞులు. ..ఇంకా రావు ట్రీట్‌మెంట్ పొందుతూనే ఉన్నాడు. ఆరోగ్యాన్ని కోలుకొంటున్నాడు..., కాని. .. ఆయన ప్రవర్తనలో విపరీతమైన మార్పు డాక్టర్లకు కన్పించింది. రావ్‌ను.... కొంచంగా నైనా ... తెలుసుకున్న మా అందరకూ ఆయన ప్రవర్తనలో మార్పు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇప్పుడు కూడ.... రావ్ ... ఆయనకూ నాకూ యింతకుముందు పరిచయం లేనట్టుగా ప్రవర్తించుతాడు .. , హార్టుకూ, బ్రెయిన్‌కూ సంబంధం ఉందనీ, హార్టును మార్చటంవల్ల బ్రెయిన్‌లో కూడ మార్పులు రావడానికి చాలా అవకాశాలు ఉన్నవనీ విజ్ఞానవేత్తలు కనిపెట్టారు.... కాని వాళ్ళ పరిశోధనల ద్వారా యింత మార్పు....రావ్‌లో వచ్చినంత మార్పు రావటానికి అవకాశం వుంటుందని వారు కనుగొనలేదు. యింతటి మార్పుకు అవకాశం వుండవచ్చునని కూడ వారు ఊహించలేకపోయారు. మొదటిసారిగా రావ్‌కేసు వారికి ఒక నూతన అవకాశాన్ని యిచ్చింది. ఒక నూతన సిద్ధాంతాన్ని కనిపెట్టటానికీ, యిదివరకటి ప్రయోగాలూ,



సిద్ధాంతాలూ అన్నీ తప్పు అని చెప్పటానికీ యిప్పుడు వాళ్ళకు అవకాశం దొరికింది''

''మరికొన్ని నూతన విషయాలు తెలుసుకోటానికి....రావ్....తన బంధు వులనూ, దీనికి పూర్వం లాగా తెలిసిఉన్న మనుష్యులను కలుసుకోవటంతో పూర్వపు సంఘటనలు గుర్తురావటంవల్ల,...మరల రావ్‌లో ఏమయినా మార్పు వస్తుందా? ఆయన అసలు యిదివరకు పరిచయ మున్నవారిని గుర్తిస్తారా? .... మార్పు వస్తే ఎంతవరకు మార్పు వస్తుంది?.... ఇక్కడ ఆయన ప్రవర్తన....పరిచయ మున్న వ్యక్తులు కలిపినప్పుడు .. ఎలా ఉంటుంది?... మొదలగు విషయాలు తెలుసుకోటానికి రావ్‌ను యిక్కడకు పంపించారు. రావ్ నాకు తెలియటం వల్లనూ, నేనూ తెలుగువాడనవటం వల్లనూ,...ఆయనతో కూడ నన్ను పంపించారు. ఈ మధ్య మీరు రావ్‌కు వాసిన ఉత్తరాలు అతడు చదవనే లేదు. అవి అన్నీ అతడి రూములో ఓపెన్ చేయకుండానే పడిఉన్నాయి.

ఆ ఉత్తరాలు వల్లనే, విజ్ఞాన వేత్త లకూ, శరీర శాస్త్రవేత్తలకూ, మన శాస్త్ర వేత్తలకూ, మీరు, రావూ.... ఒకరిని ఒకరు ఎలా ప్రేమించు కున్నారో తెలిసు. అందువల్లనే వారందరూ కలసి, యీ ఏర్పాటు చేశారు. మిమ్మలను కలుసు కున్న ప్పుడు రావ్ ఎలా ప్రవర్తించుతాడో అనేది వాళ్ళ పరిశోధనలకు ఎంతో అవ సరం. మీరు చిత్తూరు జిల్లా వారవటం వల్లనూ మద్రాసులో చదువు కొనటం వల్లనూ మద్రాసు మీకు కొత్తగాదనీ. దగ్గర కూడ కాబట్టి తప్పక యీ అవకా శాన్ని ఉపయోగించు కోటానికి వస్తారనీ. రావ్ మకాం మద్రాసులో ఏర్పాటుచేసి. రావ్ ఏదో అమెరికన్ కంపెనీ పని మీద వస్తున్నట్టూ, అన్ని తెలుగు పేపర్లలోనూ ప్రకటనలు యిచ్చారు. మీరు రాని పక్షం

లో, నేనే స్వయంగా మిమ్మలను కలుసుకొనో, లేక ఉత్తరం రాసో మీరు రావూ కలునుకునే ఏర్పాటు చేయవలసి వచ్చేది."

"హార్టును మార్చటం వల్ల బ్రెయిన్ లో వచ్చే సహజమైన మార్పుకు తోడు! ఆపరేషన్‌కు ముందు.... రావు లేనిపోని ఊహాలతో, అనుమానాలతో ఉండటవల్ల! యింత మార్పు అతడిలో వచ్చి ఉండవచ్చునని, అక్కడ మన శాస్త్ర వేత్తలకు అనుమానం ఉండటం వల్ల, మీ అందం, మీ ప్రేమా! రావ్‌ను మరల పూర్వపు మనిషిగా మార్చ వచ్చు నేమోనని ఆశించారు. అలాంటి మార్పు కొరకు నేను ఎదురు చూశాను. కాని లాభం లేక పోయింది. అతడికి మీరంటే జాలితప్ప, ప్రేమలేదు."

"ఎవరో! తండ్రి, కూతురు, నా వెంట పడ్డారు. నేను ఆ వ్యక్తిని కాదని ఎంత చెప్పినా నమ్మటంలేదు. నా హృదయం ఏనాడో ఎండి ఎడారి అయింది, ఆ అమ్మాయి అందమైంది చదువుకొన్నది సంస్కారం గల అమ్మాయి అనిపిస్తుంది. ఆయన కూడా పెద్దమనిషి లాగున్నారు. పాపం! ఎవడో ద్రోహం చేశాడు. "అన్నాడు ఎంతో జాలిగా అలా అతను ఏమీ ఎరుగనట్టుగా మాట్లాడుతుంటే, నాకూ ఏమి తోచకుండా ఉంది".

"అయ్యో....భగవంతుడా, .మాకు,"

"అమ్మా.... నళినీ! చదువుకున్నదానివీ, పరిస్థితులను అర్థం చేసుకో గలదానివీ.... మీరే.... యిలా! దుఃఖపడుతూంటే! మీ నాన్న గార్ని చూడండి.... యీ వయస్సులో ఆయనకు.... యీ బాధను భరించటం ఎంత కష్టమో ఆలోచించండి, ఆయన సుఖం మీ చేతుల్లో ఉంది.... కనీసం ఆయన కోసమైనా మీరు దుఃఖాన్ని దిగమ్రింగి- ధైర్యంగా ఉండాలి.... మీరే ఆయనకు ధైర్యం చెప్పాలి! జరిగినదంతా, ఒక పీడకలగా భావించి, గుండెను రాయి చేసుకొని.... భవిష్యత్తుని సుఖమయం చేసు కుంటానికి ప్రయత్నించాలి.... దీనిలో ఎవరి తప్పు ఏమి లేదు. బాధపడి చేయగలిగింది ఏమి లేదు. మనిషి ఆశించినట్టు అన్నీ సవ్యంగా జరిగితే.... జీవితానికి అర్థమే ఉండదేమో!" మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది, అన్నీ మీకూ తెలుసు.... నేను చెప్పవలసిందీ ఏమీ లేదు "

"మూర్తిగారూ! తిరిగి వెళ్ళిన తరువాత యీ ఫలితాలు తెలుసుకున్న శాస్త్రజ్ఞులు, మరేమైనా మార్గాల ద్వారా ఆయనను మామూలు మనిషిని చేయగలిగితే మీరు! నాకు".

"ఇది నీవు నాకు చెప్పాలా అమ్మా! అడుగో రావ్....బయటకు వచ్చాడు.... వస్తా! సెలవ్".